# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>31.10.2025.</u>**

## <u>భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్న డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ. పి.ఎస్.గారు</u>.

దేశసమైక్యతను మరియు సమగ్రతను చాటిచెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఉక్కుమనిషి, దేశ ఐక్యతా వాది మరియు భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ది.**31.10.2025**వ తేదీన జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అడ్మిన్ డి.సి.పి. గారు మాట్లాడుతూ..... భారతదేశాన్ని ఏకీకరణ చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు. ఏక్తా దివస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించుకునే నేపధ్యం గురించి వివరించారు. చాలా పోరాటాలు చేసి స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు. పటేల్ గారు హోం మంత్రి స్థానంలో బాగా కృషి చేశారన్నారు. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన దేశంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత ఐక్యమత్యాన్ని పాటించి దేశం మరింత అభివృద్ధి చెంది ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచేలా కలిసికట్టుగా పాటుపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారితోపాటు, సి. పి. ఓ అధికారులు, పోలీస్ అధికారులు, సి.పి.ఓ.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

*** * ***